ఈనాడు తమిళనాడు

గురువారం 16 మే 2019




శైలేంద్రబాబును జ్ఞాపికతో సత్కరిస్తున్న సంయుక్త వెంకటాచలం

# 'వైద్యశాలలకు గుర్తింపు తెచ్చేది నర్సులే'

**టీనగర్, న్యూస్‌టుడే:** ప్రతి వైద్యశాలకు నర్సులే బ్రాండ్ అంబాసిడర్లని రాష్ట్ర రైల్వే విభాగ పోలీసు డీజీపీ శైలేంద్రబాబు పేర్కొన్నారు. చెన్నై పోరూర్‌లోని శ్రీ రామచంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో బుధవారం సంస్థ వైద్యశాల ఆవరణలో నర్సుల డే ఉత్సవాలు జరిగాయి. ఉత్తమంగా పని చేసిన నర్సులకు అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ.. ధనవంతులైనా, రోగియైనా వారిలో మానసిక ఆవేదన ఉండక తప్పదన్నారు. అలాంటి వారు చికిత్స పొందుతుండగా వారిలో ఉత్సాహాన్ని నింపుతూ పని చేస్తున్నట్లు తెలిపారు. మరోవైపు వారి పలకరింపు, వారి వ్యవహార శైలితో రోగులకు వైద్యశాలలపై విశ్వాసం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో వైస్ ఛాన్స్‌లర్ విజయరాఘవన్ తదితరులు పాల్గొన్నారు. ముందుగా సంస్థ ట్రస్టీ సంయుక్త వెంకటాచలం డీజీపీ శైలేంద్రబాబును జ్ఞాపికతో సత్కరించారు.